క్లుప్తంగా

వలంటీర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

రాయదుర్గం రూరల్: మండలంలోని ఆవులదట్ల సచివాలయ పరిధిలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం తెలిపారు. రిజర్వేషన్ మేరకు ఎస్టీ కులానికి చెంది ఉండి, 10వ తరగతి ఉత్తీర్ణత చెందిన అభ్యర్థులు అర్హులన్నారు. దరఖాస్తుదారులకు ఈనెల 22న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ సునీత

ఉరవకొండ: స్థానిక శివరామిరెడ్డి కాలనీలోని అంబేడ్కర్ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ జయమ్మ, గ్రంథాలయాధికారి కుళ్లాయమ్మ ఆధ్వర్యంలో పిల్లలు శాంతాక్లాస్, మేరీమాత, క్రీస్తు వేషధారణల్లో అలంకరించారు. అనంతరం ప్రిన్సిపాల్ కేక్ కట్ చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీసస్ చూపిన ప్రేమ మార్గంలో నడవాలన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి



మాట్లాడుతున్న ఎంపీపీ నరసింహులు

ఉరవకొండ: రాకెట్ల పీహెచ్‌సీ పరిధిలో పేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ నరసింహులు సూచించారు. శుక్రవారం రాకెట్ల పీహెచ్‌సీలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ అమృతరాజ్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్, పెన్నహోబిలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ నరసింహులు మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి

ఉరవకొండ: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని కేజీబీవీ, అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. రాత్రిపూట దోమతెరలు తప్పనిసరిగా వాడాలన్నారు. జ్వర పీడితులు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

రేపు జాతీయ పెన్షనర్ల దినోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద పెన్షనర్ల భవనంలో ఆదివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించనున్నట్లు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లను సన్మానిస్తామన్నారు. పింఛనర్లందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

విద్యతో పాటు క్రీడలూ అవసరం



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎస్‌ఐ సత్యనారాయణ

కూడేరు: విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఎస్‌ఐ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం మండలంలోని కమ్మూరుకు చెందిన క్రీడాకారులకు పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ ఉచితంగా వాలీబాల్ కిట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి పాటుపడండి

- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి
- అట్టహాసంగా సంగమేశ్వరాలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



ధర్మకర్త రామదుర్గం క్రిష్టప్ప, కమిటీ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

కూడేరు: 'దక్షిణ భారత దేశంలో ప్రఖ్యాతిగాంచిన శివాలయాల్లో కూడేరులోని స్వయంభు శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర ఆలయం ప్రధానమైంది. భక్తులు, దాతలు, దేవదాయ శాఖ అధికారులను సమన్వయం చేసుకుని ఆలయాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలి' అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఆలయ నూతన ధర్మకర్త , కమిటీ సభ్యులకు సూచించారు. సంగమేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన అట్టహాసంగా నిర్వహించారు. ధర్మకర్తగా రామదుర్గం క్రిష్టప్ప, కమిటీ సభ్యులుగా శంకర్‌రెడ్డి (టీవీల మెకానిక్), ఎం.లీలావతి, ఈ.ప్రతిభా భారతి, రెంటాల శ్రీనివాసులు, వై.అలివేలమ్మ, ఎం.పద్మావతి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఆలయానికి ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. సుమారు రూ.80 లక్షలతో ఉత్తర-దక్షిణ గాలి గోపురాలను నిర్మించేందుకు బళ్లారికి చెందిన భక్తుడు బసన్న గౌడ్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. దాతలతో విరాళాలు సేకరించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.బాబు, ఎంపీపీ నారాయణ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని, మండల కో-ఆప్షన్ సభ్యుడు సర్దార్‌వలి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రా రెడ్డి, ఆలయ జీర్ణోద్ధారణ కమిటీ సభ్యుడు ప్రవీణ్, పురోహితులు శివశంకర్శాస్త్రి, మహేష్‌స్వామి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

సమ్మె వీడి విధుల్లో చేరండి



బెళుగుప్పలో మాట్లాడుతున్న డీఈఓ నాగరాజు

బెళుగుప్ప: పిల్లల భవిష్యత్ కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెను వీడి విధుల్లోకి చేరాలని డీఈఓ నాగరాజు సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలతో తహసీల్దార్ ఓబులేసు, ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డిలతో కలసి ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది కేంద్రాలను మూసి వేసి నిరవధిక సమ్మెకు దిగడం సరికాదన్నారు. ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల భవిష్యత్ చూడాలన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల, ఉరవకొండ క్లస్టర్ అధ్యక్షురాలు సత్యవతి, డీటీ పీరా, సూపర్‌వైజర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

రాయదుర్గంటౌన్: కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్, విద్యాశాఖ, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని 10 అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు తీశారు. సమీప ప్రభుత్వ పాఠశాలల నుంచి మధ్యాహ్న భోజనాన్ని అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా చేయించి చిన్నారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, వీఆర్వో మహేష్, సచివాలయ మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, మెప్మా సీఓలు తదితరులు పాల్గొన్నారు. కాగా అంగన్‌వాడీల సమ్మె శుక్రవారం కూడా కొనసాగింది.

లీజుకు ఆర్టీసీ స్థలం

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని పావగడకు వెళ్లే రహదారి పక్కన ఉన్న ఆర్టీసీకి చెందిన 2.45 ఎకరాల ఖాళీ స్థలంలో దుకాణాలు నిర్వహించడానికి లీజుకు ఇవ్వడానికి టెండర్లు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ రామచంద్ర శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల వ్యాపారులు www.apsrtc.ap.govin వెబ్‌సైట్‌లో టెండర్ అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని డిసెంబర్ 27లోగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫీస్, కడప కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కంటి వైద్యశిబిరానికి స్పందన

వజ్రకరూరు: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం జన్ సంకల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 13 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

వైభవంగా ఈశ్వరీదేవి నూతన రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

వజ్రకరూరు: మండలంలోని కమలపాడులో శుక్రవారం సాయంత్రం ఈశ్వరీదేవి నూతన రథోత్సవం(తేరు) వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని శాంతానంద ఆశ్రమంలో ఉదయం సుప్రభాతసేవ చేపట్టారు. అనంతరం ఈశ్వరీదేవి అమ్మవారు, సద్గురు శాంతనంద (రంగయ్య)స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మాలధారణస్వీకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం భగవద్గీత సామూహిక పారాయణం, యజ్ఞం, పూర్ణాహుతి, మహామంగళహారతి, తీర్థప్రసాదవినియోగం తదితర కార్యక్రమాలు కొనసాగాయి. మధ్యాహ్నం అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారు, గురుదేవుల ఉత్సవ విగ్రహాల రథోత్సవంలో అధిష్టించారు. అనంతరం 101 కలశాలు, మేళతాళాలు, భజనలతో ఊరేగింపు నిర్వహించారు. వేడుకలకు వైఎస్సార్ జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం ఈశ్వరీమహాదేవి మఠానికి చెందిన వీరశివకుమారస్వామి హాజరై ప్రసంగించారు. ఆశ్రమ నిర్వాహకుడు గురుసేవానందస్వామి, సర్పంచు కె.తిరకమ్మ, రుత్వికుడు చంద్రమౌళీస్వామి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం



బెళుగుప్పను కరువు మండలాల జాబితాలో చేర్చాలని డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, ఆర్డీఓ రాణి సుస్మితకు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

బెళుగుప్ప: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని స్పందన నోడల్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణి సుస్మిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మంటపంలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా గుండ్లపల్లి నుంచి రాయదుర్గం వెళ్లే జాతీయ రహదారికి లింకు రోడ్డు నిర్మించాలని, జీడిపల్లివాసులకు పునరావాసం కల్పించాలని ఆయా గ్రామస్తులు డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓకు వినతిపత్రం అందించారు. మూడు నెలల క్రితం వితంతు పింఛన్ మంజూరు కాగా ప్రస్తుతం తాను మృతి చెందినట్లు సచివాలయ జాబితాలో చూపుతోందని, సమస్యను పరిష్కరించాలని హనిమరెడ్డిపల్లికి చెందిన జ్యోతి అధికారులకు విన్నవించారు. బెళుగుప్పను కరువు మండలాల జాబితాలో చేర్చాలని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్, ప్రధాన కార్యదర్శి అశోక్, నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, కేశవరెడ్డి పాతన్న కోరారు. మండలంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి రెవెన్యూ శాఖకు 34, పంచాయతీ రాజ్ -16, హౌసింగ్-7, పోలీస్‌శాఖ -4 చొప్పున మొత్తం 79 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ ఓబులేసు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ నాగరాజు, డీఎల్‌డీఓ శంకర్, డిప్యూటీ తహసీల్దార్ పీరా, ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి, ఎస్‌ఐ శివ, వివిధ శాఖల జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి



ఉరవకొండలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కళ్యాణదుర్గంలో..

ఉరవకొండ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలను సైతం తృణపాయంగా అర్పించిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని సర్పంచ్ లలితమ్మ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈడిగప్రసాద్, ఆంజినేయులు, పామిడిజాకీర్, వన్నూర్‌సాబ్, ఆసిఫ్, మల్లి, టైలర్ శర్మాస్, జోగి హనమంతు, జోగి భీమా, పచ్చి రవి, కోఆప్షన్ సభ్యుడు సలీం, వడ్ల సలీం, బెళగల్ షమ్ము, తాషాఖాదర్, పామిడి జాకీర్, జిలాన్, జక్రి, సమీర్, గోల్డ్ మలిగిలి శర్మాస్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: రాష్ట్రసాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జయం విశ్వనాథ్ అన్నారు. పట్టణంలోని గాంధీ చౌక్ సర్కిల్లో శుక్రవారం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్య వైశ్య సంఘం సభ్యులు అశ్వర్థనారాయణ, గోపీనాథ్, సంపత్, వెంకటరాముడు, శివకుమార్, కార్తీక్, సందీప్, సత్యహర్ష తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

రాయదుర్గం రూరల్: స్థానికమండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో శనివారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరు కావాలన్నారు.

నేడు ఆంజనేయస్వామి రథోత్సవం

గుమ్మఘట్ట: మండలంలోని బేలోడు గ్రామంలో శనివారం ఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రరెడ్డి హాజరవుతారన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర షష్టి ఉత్సవాలు ప్రారంభం

ఉరవకొండ: పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో షష్టి, కల్యాణ ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి అర్చకుడు దివాకర్‌శర్మ, ఈఓ అంగదాల కృష్ణయ్య, చైర్మన్ ఎంసీ కరిబసి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామికి 11 కిలోల తేనె, వివిధ రకాల పండ్ల రసాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించండి

రాయదుర్గం రూరల్: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి డిమాండ్ చేశారు. వసతి గృహాల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ట్రంక్ పెట్టెలు తీసుకువచ్చి, బెడ్‌షీట్ల మీద పడుకుని శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ తాలూకా అధ్యక్షుడు అభిషేక్ , కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు మల్లికార్జున, మంజు, కార్తీక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కమిటీల్లో పలువురికి చోటు

రాయదుర్గం/కళ్యాణదుర్గం/ఉరవకొండ: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో పలువురికి వైఎస్సార్‌సీపీలో కీలక పదవులు లభించాయి. జిల్లా కమిటీలో వివిధ అనుబంధ విభాగాలకు సంబంధించి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి పదవులను భర్తీ చేస్తూ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా పదవులు పొందిన వారు మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయా విభాగాల్లో పదవులు లభించిన వారి వివరాలు ఇలా..

రాయదుర్గం వివరాలు..

బీసీ సెల్ కమిటీ: జిల్లా ఉపాధ్యక్షుడు తప్పడి శివ, కార్యదర్శి ఎస్.రఘురామ్, సంయుక్త కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్
క్రిష్టియన్ మైనారిటీ సెల్: జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్, కార్యదర్శి కొలిమి ఆనంద్, సంయుక్త కార్యదర్శులుగా కే విజయ్, వైజాక్ రవి
కల్చరల్ వింగ్‌కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.తిప్పేస్వామి, సంయుక్త కార్యదర్శులు ఆంజనేయులు, బీ అయ్యప్ప.
ఐటీ వింగ్ కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ హనుమంతు, కార్యదర్శి బొందనకల్లు సాయిహర్ష, సంయుక్త కార్యదర్శి నాగేంద్ర
మహిళా విభాగం కమిటీ: జిల్లా ఉపాధ్యక్షురాలు కేటీ బసమ్మ, కార్యదర్శి కే ఉషరాణి, సంయుక్త కార్యదర్శులు పీ సిద్దమ్మ, వన్నళి పవిత్ర
మానిటరీ సెల్ విభాగం: జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ షబ్బీర్, కార్యదర్శి ఎం.ఇంతియాజ్, సంయుక్త కార్యదర్శులు డి ఖాసీంపీరా, బషీర్
పంచాయతీ రాజ్ వింగ్ కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులరెడ్డి, కార్యదర్శి గొల్ల రామచంద్రప్ప, సంయుక్త కార్యదర్శులు సీ పల్లక్కిరెడ్డి, పీ ఖలందర్
పబ్లిక్ వింగ్‌కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, సంయుక్త కార్యదర్శులు టీ యల్లప్ప, ఎం.రాజు
రైతు విభాగం కమిటీ: జిల్లా ఉపాధ్యక్షుడు పీ హనుమంతరాయుడు, సంయుక్త కార్యదర్శులు జీ శ్రీరామిరెడ్డి, జీ భీమరెడ్డి
ఎస్సీసెల్ కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి కేబీ గోపి, కార్యదర్శి బీ కొల్లప్ప, సంయుక్త కార్యదర్శి హెచ్ హనుమంతప్ప
ఎస్టీ సెల్ కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి వీ శివానాయక్, కార్యదర్శి జయరామ్‌నాయక్, సంయుక్త కార్యదర్శి రామారాయక్
స్టూడెంట్ వింగ్ కమిటీ: జిల్లా ఉపాధ్యక్షుడు బీ రమేష్, కార్యదర్శి టీ నగేష్, సంయుక్త కార్యదర్శులు జీ లోకేష్, పూల మల్లికార్జున, హెచ్ సురేష్.
వాణిజ్య భాగం కమిటీ: జిల్లా అధ్యక్షుడు జీ పాలాక్షిరెడ్డి, జనరల్ కార్యదర్శి ఎస్.సతీష్‌గుప్తా, సంయుక్త కార్యదర్శులు జయంతి విష్ణు శెట్టి, కొంతెం రవి
వికలాంగుల విభాగం కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మహబూబ్‌బాషా, సంయుక్త కార్యదర్శి బీ ఆంజనేయులు
వీవర్స్ వింగ్ కమిటీ: జిల్లా అధ్యక్షుడు చిందనూరు నాగరాజు, ఉపాధ్యక్షుడు కే చిత్రశేఖరప్ప, ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్ప, కార్యదర్శి దబ్బాడి మంజునాథ్, సంయుక్త కార్యదర్శి ఎ.శివకుమార్.
యూత్ వింగ్ కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి బుట్టా రాజశేఖర్, కార్యదర్శి యూ లోకేష్, సంయుక్త కార్యదర్శి బీ శేఖర్
వైఎస్సార్ సేవాదళ్ కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.విజేంద్ర, సంయుక్త కార్యదర్శులు ఎంజీ వీరన్న, ఎం లక్ష్మీనారాయణ
వైఎస్సార్ టీయూసీ కమిటీ: జిల్లా కార్యదర్శి బీ తిప్పేస్వామి, సంయుక్త కార్యదర్శి బీ దేవేంద్ర

కళ్యాణదుర్గం వివరాలు..

వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం: జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలప్ప, కార్యదర్శి హనుమంతరాయుడు, సహాయ కార్యదర్శిగా.ఎం రవి
జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగం: జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శులుగా విల్సన్, ప్రభాకర్
కల్చరర్ విభాగం: జిల్లా అధ్యక్షుడు చిన్నంపల్లి సోమశేఖర్, కార్యదర్శి హనుమంతరాయుడు, సహాయ కార్యదర్శులు ఎరిడికేర ఎర్రిస్వామి, ఓబుళపతి
ఐటీ విభాగం: జిల్లా ఉపాధ్యక్షుడు గూడురు గంగన్న, కార్యదర్శి వడ్డే భరత్, సహాయ కార్యదర్శులు తలారి శాంతికుమార్, రవీచంద్రారెడ్డి
మహిళా విభాగం: కార్యదర్శి కర్తనపర్తి కోమల, సహాయ కార్యదర్శులు త్రివేణి బట్టువాణిపల్లి మార్తమ్మ
మైనార్టీ విభాగం: ప్రధాన కార్యదర్శి అఫ్జల్, సహాయ కార్యదర్శులు యరిడికెర నజీర్, అబ్బాష్
పంచాయతీరాజ్ విభాగం: జిల్లా ఉపాధ్యక్షుడు బీఎన్ శేషు, కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శులు సుమిత్రపాల్, ఇట్లంపల్లి దొణస్వామి,
ప్రచార కమిటీ: జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మజీ రమేష్, ప్రధాన కార్యదర్శి యటకల్లు రామబీమప్ప, కార్యదర్శి ముద్దినాయనపల్లి భాస్కర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు కుర్లపల్లి హనుమంతరాయుడు, మల్లాపురం నరసింహులు
జిల్లా రైతు విభాగం: జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిదేవరపల్లి హనుమంతరాయుడు, కార్యదర్శి ముకుంద, సహాయ కార్యదర్శులు ప్రతాప్‌రెడ్డి, వన్నూర్‌స్వామి
ఎస్సీ సెల్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, కార్యదర్శి తిప్పేస్వామి, సహాయ కార్యదర్శులు మల్లికార్జున, క్రాంతికుమార్, గొల్లపల్లి లింగమయ్య
ఎస్టీ సెల్ విభాగం: జిల్లా ప్రధాన కార్యదర్శి పీటీఆర్ పల్లి నాగేష్‌నాయక్, కార్యదర్శి రాళ్లపల్లి ఆదెప్ప, సహాయ కార్యదర్శులు దైయాకనాయక్, గంగాధర్
విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి షేక్షావలి, కార్యదర్శి నవీన్
వాణిజ్య విభాగం: జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు వడ్డే వెంకటప్ప, గోపాల్‌రెడ్డి
వికలాంగుల విభాగం: జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్, కార్యదర్శి బసవరాజు
చేనేత విభాగం: సహాయ కార్యదర్శులు మచ్చేంద్రప్ప, సీబాయి గోపాల్
యూత్ విభాగం: కార్యదర్శి శివశంకర్ నాయక్, సహాయ కార్యదర్శులు అమరేంద్ర, బాపూజీ
సేవాదళ్ విభాగం: జిల్లా అధ్యక్షుడు పెరుగు తిమ్మరాజు, కార్యదర్శి సుధామణి, సహాయ కార్యదర్శులు నిజవల్లి బాబు,ఎరిడికెర తిప్పేస్వామి
వైఎస్సార్‌టీయూసీ కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిగల్లు నరేంద్ర రెడ్డి, కార్యదర్శి కొత్తూరు గోపాల్‌రెడ్డి సహాయ కార్యదర్శులు చెర్లోపల్లి ఖాసీం, సురేంద్ర

ఉరవకొండ వివరాలు..

బీసీ సెల్ కమిటీ: జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, ప్రధాన కార్యదర్శి కురుబ రమేష్, కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శులు భాస్కర్, గంగాధర్
క్రిస్టియన్ మైనార్టీ సెల్ కమిటీ: జిల్లా అధ్యక్షుడు మండ్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి సుజాత, కార్యదర్శులు ప్రభుదాస్, రాజశేఖర్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు
సాంస్కృతిక విభాగం కమిటీ: ఉపాధ్యక్షుడు మాలాపురం జయరాం, ప్రధానకార్యదర్శి నాగరాజు, కార్యదర్శులు సురేష్, దాదా అయ్యర్, సహాయ కార్యదర్శి సోమశేఖర్‌రెడ్డి
ఐటీ వింగ్ కమిటీ: ప్రధాన కార్యదర్శి రాజీవ్ రెడ్డి, కార్యదర్శులు భార్గవ్, చిరంజీవిరెడ్డి, సహాయ కార్యదర్శులు ఆలీ, జయంత్‌రెడ్డి
జిల్లా మహిళా విభాగం కమిటీ: జిల్లా ప్రధానకార్యదర్శి హేమవతి, కార్యదర్శులు పుష్పవతి, భూమా కమలమ్మ, సహాయ కార్యదర్శులు అక్కమ్మ, శకుంతలభాయి
మైనార్టీ సెల్ కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం జిలాన్, కార్యదర్శులు ఇమాంసాబ్, లాలుసాబ్, సహాయ కార్యదర్శులు నజీర్, లెనిన్
పంచాయతీరాజ్ విభాగం కమిటీ: అధ్యక్షుడు బసవరాజు, ప్రధాన కార్యదర్శి యోగేంద్ర రెడ్డి, కార్యదర్శులు రుద్రమ్మ, మస్తాన్, సహాయ కార్యదర్శులు సుబ్బమ్మ, ధనంజయ
పబ్లిసిటీ వింగ్ కమిటీ: ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కార్యదర్శులు మదమంచి బాబుప్రసాద్, షణ్ముఖగౌడ్, సహాయకార్యదర్శులు రఘపతి, బొమ్మ లింగన్న
రైతు విభాగం కమిటీ: ప్రధానకార్యదర్శి గోపాలకృష్ణ, కార్యదర్శులు తిమ్మారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు వర్దన్‌రెడ్డి, మోహన్
ఎస్సీ సెల్ కమిటీ: ఉపాధ్యక్షుడు బండారుమోహన్, ప్రధాన కార్యదర్శి మీసుగ హనుమప్ప, కార్యదర్శి గోవిందు, సహాయ కార్యదర్శులు నాగరాజు, విజయనిర్మల
ఎస్టీ సెల్ కమిటీ: జిల్లా ప్రధానకార్యదర్శి ప్రసాద్‌నాయక్, కార్యదర్శులు కొర్ర శివాజీ, సుంకేనాయక్, చత్రేనాయక్, సహాయ కార్యదర్శి సాలమ్మభాయి
విద్యార్థి విభాగం కమిటీ: ప్రధానకార్యదర్శి ధనంజయ, కార్యదర్శి ఆసీఫ్, సహాయకార్యదర్శులు తేజస్వామి, పాటిల్‌మోహన్‌గౌడ్
వాణిజ్య విభాగం కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజుశెట్టి, కార్యదర్శులు జీఎంఎస్ మీరంబాషా, చంద్రశేఖర్‌రెడ్డి, సహాయకార్యదర్శులు పొలా ప్రసాద్, నారాయణస్వామి
వికలాంగుల విభాగం కమిటీ: ప్రధానకార్యదర్శి శివప్ప, కార్యదర్శులు వెంకటస్వామి, వడ్డే ఆంజనేయులు, సహాయ కార్యదర్శి రాజేష్
చేనేత విభాగం కమిటీ: జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ఎర్రిస్వామి, కార్యదర్శులు కరూర్‌వెంకటేష్, కాసుల ఆంజి, చంద్రమౌళి, నిమ్మల వెంకటరమణ, జిలకర మోహన్, సహాయ కార్యదర్శులు సోమశేఖర్, వెల్పుల కుళ్లాయప్ప
యువజన విభాగం కమిటీ: ప్రధాన కార్యదర్శి శశాంక్‌రెడ్డి, కార్యదర్శి వడ్లసలీం, సహాయ కార్యదర్శులు విజయభాస్కర్‌రెడ్డి, బండారు వీరేంద్రకుమార్
వైఎస్సార్ సేవాదళ్ కమిటీ: సహాయ కార్యదర్శి ధనంజయ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్యదర్శులు హనుమంతరెడ్డి, లేపాక్షి, సహాయకార్యదర్శి తిమ్మరాజు
వైఎస్సార్‌టీయూసీ కమిటీ: జిల్లా ఉపాధ్యక్షుడు నేసే కోదండరామ్, ప్రధాన కార్యదర్శి వన్నూర్‌స్వామి, కార్యదర్శి మంజునాథ్‌రెడ్డి, సహాయకార్యదర్శులు శ్రీనివాసులు, వెంకటేష్